జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 20 | మార్చి | 2025 ◆ పేజీలు :7

## మాదకద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

- యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి
- ఎక్సైజ్,విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కళాశాలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.



**కరీంనగర్ బ్యూరో, మార్చి 19, (ప్రజాజ్యోతి):** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మత్తు పదార్థాల

మిగతా 2 లో...



కన్నీటితో తడిసిన రైతు కన్నులు..

2 లో..

# నీరందక... ఎండిన పంటలు!

- పశువుల మేతకు పనికొస్తున్న పంట పొలాలు
- ప్రభుత్వం స్పందించకపోతే రైతుల బ్రతుకు రోడ్డుపాలే.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు ప్రాంతాలలో పంటలకు నీరు అందక వరి పంటలు ఎండి పోతున్నాయి. దీంతో రైతుల కండ్లు కన్నీరుతో నిండుతున్నాయి. అన్ని ఉన్న అల్లుడినోట్లో శని.. చుట్టూ నిండు కుండలాగా నర్మాల ఎగువ మానేరు, మల్కపేట్ రిజర్వాయర్, మిడ్ మానేరు (రాజ రాజేశ్వర జలాశయం) ఉన్నకూడా రైతులు వేసిన పంటలకు మాత్రం నీరు అందడం లేదు. సూర్య భగవానుడి ప్రతాపంతో ఎండలు మండిపోతున్నాయి.

◆ ఎల్లారెడ్డిపేట, ప్రజాజ్యోతి



## క్రమశిక్షణతోనే అపూర్వ విజయాలు సొంతం

- అనుభవం కలిగిన మన జిల్లా కలెక్టర్ ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలి
- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి
- స్ఫూర్తిదాయకంగా అల్ఫోర్స్ టైనిటాట్స్ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.

**కరీంనగర్ బ్యూరో, మార్చి 19, (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని క్రమశిక్షణతో అపూర్వ విజయాలు సొంతం చేసుకోవచ్చని గౌరవనీయులు పామెలా సత్పతి (ఐఏఎస్), జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్, కరీంనగర్,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో "ఫ్లోరెంట్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ టైనీటాట్స్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు

మిగతా 2 లో...

## కరీంనగర్ జైలును సందర్శించిన పోలీసు కమీషనర్

**కరీంనగర్ క్రైం, మార్చి 19, ప్రజాజ్యోతి:** కరీంనగర్ జైలును బుధవారం కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం సందర్శించారు. జైలు సెక్యూరిటీని పరిశీలించారు. జైలులో ఉన్న పరిశ్రమలను, అందులో ఉత్పత్తి అవుతున్న స్టీల్ ఫర్నిచర్ , అగరుబత్తిల తయారీ కేంద్రం, ఫినాయిల్ తయారీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జైలులో ఖైదీల కొరకు ఏర్పాటు చేయబడిన వంటశాల, క్యాంటీన్ , ఫోన్ సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన రూము, ములాఖత్ రూము, లైబ్రరీ, ఖైదీలు వుండే బ్యారక్ గదులు , ఆసుపత్రి , మహిళా జైలులను సందర్శించారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో...



## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

- ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందించాలి.

**జగిత్యాల బ్యూరో, మార్చి19, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాల ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీఅశోక్ కుమార్ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ




ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు

మిగతా 2 లో...

## మాదకద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు



(మొదటి పేజీ తరువాయి... )

నిర్మూలనలో భాగంగా పోలీస్, ఎక్సైజ్ సహా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కళాశాలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని, డ్రగ్స్ బారిన పడిన అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన కూడా ఉందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. స్నేహిత కార్యక్రమంలో భాగంగా ఇదివరకే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మరో దఫా అవగాహన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులకు డాగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులందరికీ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున అధికారులందరి సమన్వయంతో ఇప్పటికే జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఎస్పీ మాధవి, డిడబ్ల్యుఓ సబిత, డీఈఓ జనార్ధన్, డిఎంహెచ్వో వెంకటరమణ పాల్గొన్నారు.

## కరీంనగర్ జైలును సందర్శించిన పోలీసు కమీషనర్



(మొదటి పేజీ తరువాయి... )

ఖైదీలతో వారు మాట్లాడారు వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జైలు అధికారులతో సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరును గూర్చి ఆరా దీశారు. జైలును పరిశుభ్రంగా నిర్వహిస్తున్నందుకు పెట్రోల్ బంక్ ద్వారా ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తున్నందుకు జైలు అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్, కరీంనగర్ జైలు సూపరింటెండెంట్ జి . విజయ డేని,జిల్లా జైలు మెడికల్ అధికారి వేణుగోపాల్, జైలర్ బి రమేష్, డిప్యూటీ జైలర్లు శ్రీనివాస రెడ్డి , సుధాకర్ రెడ్డి , రమేష్ , అజయ్ చారి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

(మొదటి పేజీ తరువాయి... )

డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఎస్పీ వెంట ఎస్.ఐ అనిల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# నీరందక ఎండిన పంటలు!

**ఎల్లారెడ్డిపేట, మార్చి, 19, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు ప్రాంతాలలో పంటలకు నీరు అందక వరి పంటలు ఎండి పోతున్నాయి. దీంతో రైతుల కండ్లు కన్నీరుతో నిండుతున్నాయి. అన్ని ఉన్న అల్లుడినోట్లో శని.. చుట్టూ నిండు కుండలాగా నర్మాల ఎగువ మానేరు, మల్కపేట్ రిజర్వాయర్, మిడ్ మానేరు (రాజరాజేశ్వర జలాశయం) ఉన్నకూడా రైతులు వేసిన పంటలకు మాత్రం నీరు అందడం లేదు. సూర్య భగవానుడి ప్రతాపంతో ఎండలు మండి పోతున్నాయి. 40డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతతో భూగర్భ జలాలు అడుగంటి జలాశయాల్లో వేగంగా నీళ్ళు తగ్గుతున్నాయి. ఓవైపు ఎండలు ముదరడం, మరోవైపు భూగర్భజలాలు అడుగంటడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి.

### ఎండుతున్న బోరు బావులు, చెరువులు, కుంటలు..

రాజన్న సిరిసిల్ల జిల్లాకు నీటి సమస్య ముప్పు ముంచుకొస్తుంది. జలాశయాల్లో శరవేగంగా నీటిమట్టాలు ఘననీయంగా పడి పోతున్నాయి. ఎండవేడి, వడ గాడ్పులతో పంట పొలాలు తడి ఆరి



ఎండిపోతున్నాయి. సాగు నీరు అందించి ఎండుతున్న పంటలను కాపాడాలని రైతులతో పాటు రాజకీయ పార్టీలు ఆందోళన బాట పట్టాయి. దీంతో పంటలను కాపాడేందుకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా నీటిని విడుదల చేస్తున్నారు. భారీగా నీటిని కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తుండడంతో జలాశయాలు ఖాళీ అవుతున్నాయి. ఈ నెలాఖరు వరకు సాగునీరు ఇవ్వాలని సర్కారు నిర్ణయించడంతో ప్రస్తుతం ఉన్న నీళ్ళు వారం పదిరోజుల్లో ఖాళీ అయ్యే పరిస్థితులు కనిపిస్తుండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది.

### ఎగువ మానేరు 2.0 టీ ఎంసీ లు..

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు రెండు టీఎంసీలు సామర్థ్యం కలిగిన జీవధార జలాశయం.. మండుటెండల్లో సైతం నిండుకుండలా కనిపించే ఈ జలాశయం ఉన్న ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు.. ఎండలు దంచి కొట్టుతుండడంతో బోరుబావులు అడుగంటి బావిలో నీరు ఇంకిపోయి పంటలు ఎండుతూ రైతుల కన్నీటితో రైతు కళ్ళు తడుస్తున్నాయి..

### మిడ్ మానేర్ లో 12.5 టిఎంసీలు...

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న మిడ్ మానేర్ శ్రీ రాజరాజేశ్వర జలాశయం పూర్తి స్థాయి నీటి నిలువ సామర్థ్యం 27 టిఎంసిలు. ప్రస్తుతం 12.5 టీఎంసీల నీళ్ళు ఉన్నాయి. మిడ్ మానేర్ కు ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా 660 క్యూసెక్కుల నీరు వస్తుండగా మిడ్ మానేర్ నుంచి 2500 క్యూసెక్కుల నీటిని దిగువన ఎల్ఎండి కి మరో 650 క్యూసెక్కుల నీటిని రైట్ మేయిన్ కెనాల్ కు విడుదల చేస్తున్నారు. మరో 220 క్యూసెక్కుల నీళ్ళు ఆవిరైపోతున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఇదేవిధంగా ఎండలు కొడితే ఎండలు ముదిరి నీటిని విడుదల చేస్తే మార్చి మాసాంతం వరకు మిడ్ మానేర్ లో సైతం భారీగా నీళ్ళు తగ్గనున్నాయి. ఇప్పటికే మిడ్ మానేర్ పై ఆధారపడ్డ వేములవాడ, సిరిసిల్ల మానకొండూర్ నియోజకవర్గాల్లో సాగునీరు అందక వేలాది ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయి రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో పంటలు ఎండినప్పుడు ప్రభుత్వం స్పందించకపోతే వరి పంటకు రైతులు నిప్పు పెట్టిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. కొంతమంది రైతులు వరి పంట పొలాలను పశువుల మేత కోసం ఉపయోగిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితిలు ఏర్పడతాయి. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలకు మరల జీవం పోయాలని స్థానిక రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు..

# క్రమశిక్షణతోనే అపూర్వ విజయాలు సొంతం







(మొదటి పేజీ తరువాయి... )

చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషిచేసి అన్ని రంగాలలో పై చేయి సాధించడమే కాకుండా ఘనవిజయాలు నమోదు చేసి సమాజంలో గర్వించదగ్గ విద్యార్థులుగా ఉండాలని సూచిస్తూ ప్రతి ఒక్కరూ వారికి నేర్పినటువంటి విషయాలను తూచా తప్పకుండా సాధన చేసి పట్టు సాధించినట్లయితే ఏ పోటీ పరీక్షల్లో అయిన విజయాన్ని సులభంగా సాధించడమే కాకుండా అత్యుత్తమ స్థానాల్లో స్థిరపడవచ్చని చెప్పారు. నేడు ప్రపంచంలో అనేక మార్పులు వస్తున్నాయని ముఖ్యంగా విద్యార్థులకు బోధించే మార్గాలు చాలా విప్లవమాత్మకంగా మారుతున్నాయని వీటన్నింటిని కూడా ఉపాధ్యాయులు దృష్టిలో పెట్టుకొని సరియైన మార్గంలో అమలు పరచడమే కాకుండా సత్ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. భారతదేశంలో విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకున్నట్లయితే ఉన్నత స్థానాలలో స్థిరపడతారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డాక్టర్ వి. నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులు అన్ని రంగాల్లో పై చేయి సాధించడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలో నిపుణులైన ఉపాధ్యాయులచే అత్యుత్తమ శిక్షణ ఇప్పిస్తూ వారి విజయానికి కావలసిన వనరులను సమకూరుస్తున్నామని, ప్రణాళికలను రూపొందించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీ పరీక్షలకు సైతం ఎంపిక చేస్తూ ముందంజలో నిలుపుతున్నామని చెప్పారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు కావలసినవి సమకూర్చడమే కాకుండా పిల్లల విద్యను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోటుపాట్లను సరిదిద్ది వారిని అగ్రస్థానంలో కొనసాగించే విధంగా కృషి చేయాలని చెప్పారు.అపార అనుభవం కలిగిన మన జిల్లా కలెక్టర్ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. నేడు మన కరీంనగర్ జిల్లా అన్ని రంగాలలో ఘన విజయాలను సాధించడం మేడమ్ గారి కృషి వలనే అని చెప్పారు. వేడుకలలో వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి వివిధ రకాల పోటీ పరీక్షలలో మరియు ప్రతిభా పాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తూ చాలా చక్కటి ఫలితాలు సాధిస్తున్నందుకు పాఠశాల బృందానికి ప్రత్యేకంగా అభినందన తెలియజేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి వలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింవచేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిల్లీ లో పార్లమెంటు ఎంపీలతో కలిసి పాల్గొన్న
# బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి



**సుల్తానాబాద్ ,మార్చి 19 (ప్రజా జ్యోతి) :** న్యూఢిల్లీ తెలంగాణ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణ నాయకత్వంలో మట్ట జయంతి గౌడ్ ఆధ్వర్యంలో బీసీ మహిళా సెమినార్ తెలంగాణ భవన్లో తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా నుండి తరలి వెళ్లిన బీసీ నాయకులు ఈ సందర్భంగా. జాతీయ బీసీ సంక్షేమ శాఖ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్ల పల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ సెమినార్ లో పార్లమెంటులో 33% మహిళా బిల్లు పెట్టినందున 33% మహిళల్లో బీసీ మహిళలకు 50% ఇవ్వాలని లేకపోతే బీసీ మహిళలకు అన్యాయం జరుగుతుందని బిసి మహిళా సెమినార్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ రాజ్యసభ సభ్యులు రవిచంద్ర రావు సిపిఐ నాయకులు అజిత్ పాషా మీరందరూ సెమినార్ లో పాల్గొని బీసీ మహిళలకు న్యాయం చేస్తామని పార్లమెంటులో మేము మద్దతు ఇస్తామని చెప్పడం జరిగిందిని అలాగే తెలంగాణ శాసనసభలో బీసీలకు 42% తీర్మానం ఆమోదించడం కాకుండా బీసీల చట్టం చేసి చట్టాన్ని అమలుపరిచి పార్లమెంటుకు పంపించాలని దీని కోసం వివిధ పార్టీల అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ పార్లమెంటు సభ్యులు తో కలిసి భారత పార్లమెంటులో బిల్లు ఆమోదింప చేయాలని ఇది తెలంగాణ శాసనసభలో చట్టం అమలు చేయాలని రేపు రాబోయే రోజుల్లో 42 శాతం బీసీలకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థలు ఎన్నికలు జరపాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో మెలుగూరి అంజయ్య గౌడ్ కూకట్ల నాగరాజు జాతీయ బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ శ్రీపతి అజయ్ మహిళా నాయకురాలు స్వరూప తదితర మహిళలు నాయకులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసి నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

- **జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి 19:** ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసి నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్ లతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద బీసీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బీసి యువత ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు గల బిసి అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడ్ల పంపిణీ



**చొప్పదండి, మార్చి 19 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పెన్నులు ప్యాడ్లు పంపిణీ చేశారు. తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మ రాం మహారాజ్ సంకల్పం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. సమాజ సేవలో భాగంగా సైనికుడికి గన్ను విద్యార్థికి పెన్ను నినాదంతో ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సేవా సంస్థ సభ్యులు పెరుమాండ్ల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుల ఆమోదం పై ఖని లో కాంగ్రెస్ పార్టీ హర్షం

- **అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం**



**గోదావరిఖని , మార్చి 19 (ప్రజా జ్యోతి) :** అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ,బిసి రిజర్వేషన్ బిల్లులు ఆమోదించడంపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. బుధవారం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు గోదావరిఖనిలో కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు.అనంతరం కార్పొరేషన్ టీ జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీనగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్,నాయకులు మహంకాళి స్వామి,కొలిపాక సుజాత మాట్లాడుతూ 42% ఏకగ్రీవ తీర్మానం చేసి ఉభయ సభల్లో బిల్లును ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఇతర మంత్రులు భట్టి విక్రమార్క,ఉత్తంకుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు,దామోదర్ రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్,సీతక్క,స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం తెలుపడం చారిత్రాత్మకమన్నారు.30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి న్యాయం లభించిందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 సెక్షన్ 9 ప్రకారం జాతీయ కమిషన్ సంప్రదించి సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి అందరికీ సమానమైన అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లు 42% పెంచి ప్రజల గుండెల్లో చెరగరాని ముద్ర వేసి రిజర్వేషన్ ప్రక్రియను వేగవంతం చేసి దేశంలోనే ఎవరూ చేయలేని సాహసపతమైన నిర్ణయాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారన్నారు.విద్య,ఉద్యోగాలలో,ప్రైవేటు రంగాలలో కూడా ఈ రిజర్వేషన్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు.పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ,దాని అనుబంధ సంఘాల నాయకులు కాల్వ లింగస్వామి,దిటీ బాలరాజు,ముస్తఫా,గట్ల రమేష్, బొమ్మక రాజేష్,కొప్పుల శంకర్,సుతారి లక్ష్మణ్ బాబు,సాంబమూర్తి ఉమా, చుక్కల శ్రీనివాస్,దంత శీను,కొమ్ము వేణు,కలవల సంజీవ్,తిరుపతి, ధూళికట్ట సతీష్,గుంపుల తిరుపతి,అనుమ సత్యనారాయణ,మారంగుల రమేష్,ఆడెపు రవి,గుమ్మడి రవి,ఆడెపు దశరథం,సింహాచలం, కనుకుంట్ల అశోక్,అల్లి శంకర్,దొంతుల కిరణ్, గుండేటి శంకర్,బాబు మియా,నకీమొద్దీన్, కన్నూరి శ్రీనివాసరెడ్డి,కౌటం సతీష్,చింతల రాజిరెడ్డి,లంబు సత్యనారాయణరెడ్డి,కీర్తి నాగరాజు, మోహిత్ సన్నీ,ఇంట్లో ఓదెలు,గాజుల కిరణ్,శోభ, శాంతి,సాయి, మాధవి, రజిత,లలిత,లీలావతి,కుంట సది,ఈదునూరి మల్లేష్,ఇదినూరి రవి , పెగడపల్లి రమేష్,కొండ్ర కుమార్,గౌస్,డేవిడ్,సొల్లు రామస్వామి,వంశీ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం కొరకై దరఖాస్తు చేసుకోండి

- **యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లాల అఖిల్**



**చొప్పదండి, మార్చి19(ప్రజాజ్యోతి) :** చొప్పదండి మండలంలోని నిరుద్యోగ యువత యువ రాజీవ్ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లాల అఖిల్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా రూ. 6 కోట్లతో రాజీవ్ యువ వికాస పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం హర్షనియమని చెప్పారు. ఈ పథకం ద్వారా దాదాపు 5 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మండలంలోని నిరుద్యోగ యువత ఈ పథకం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని నల్లాల అఖిల్ కోరారు.

## తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**సుల్తానాబాద్ మార్చి 19 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్, పట్టణ కేంద్రాలల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అలాగే మంత్రివర్గానికి బుధవారం రోజున కృతజ్ఞ తలు తెలిపిన అనంతరం బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈ కార్యక్రమంలో వ్యవసా య మార్కెట్ చైర్మన్ మినపల ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివా స్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ పన్నాల రాములు న్యతరి శ్యాం సుందర్ ముస్త్యాల రవి చంద్ర గడ్ అమీర్ శెట్టి తిరుపతి రాజా గౌడ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

- **పీఆర్పీ న్యూస్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత**

**చిగురుమామిడి మార్చి 19(ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం పీఆర్పీ న్యూస్ యూట్యూబ్ ఛానల్ వారి ఆధ్వర్యంలో 30మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసి ప్రోత్సహించిన పిఆర్పీ న్యూస్ యూట్యూబ్ ఛానల్ వారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ పావని, తాజామాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,మన తెలంగాణ రిపోర్టర్ పత్తెం శ్రీనివాస్,పీఆర్పీ న్యూస్ ఛానల్ సీఈఓ పత్తెం రమేష్,మనం రిపోర్టర్ శేషం నరసింహచార్యులు,సూర్య రిపోర్టర్ జేరుపోతుల సదానందం, తెలంగాణ పత్రిక రిపోర్టర్ ఎనగందుల అశోక్,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## బకాయిలు చెల్లించకుంటే ఆస్తులు జప్తు



**చొప్పదండి, మార్చి 19 ( ప్రజా జ్యోతి):** ఆస్తిపన్ను చెల్లించని డిఫాల్టర్లు, మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు చేస్తామని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు హెచ్చరించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్తి పన్ను, నీటి పన్ను, లైసెన్స్ ఫీజు లు 100 శాతం వసూలు చేయాలని ఆదేశించారు. నల్లా బిల్లు చెల్లించని వారి కనెక్షన్లు తీసివేయాలన్నారు. 2024- 2025 ఆర్థిక సంవత్సరం గడువు ఈ నెల 31 తో ముగుస్తున్నందున బకాయిలు చెల్లించి అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

## చాకుంట జడ్పీహెచ్ఎస్ లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్



**చొప్పదండి, మార్చి 19(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం చాగుంట జడ్పీహెచ్ఎస్ లో బుధవారం ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం తిరుమల్ ఆధ్వర్యంలో హర్యానా రాష్ట్రం సంస్కృతులు, చిత్రపటాలు, ఉపకరణాల మేళా, ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిన పాఠశాల హిందీ ఉపాధ్యాయు రాలు ఫాతిమాను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ విద్యాసాగర్, తెలుగు పండిత్ కర్ణాకర్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు బాల్రెడ్డి, తెలుగు ఉపాధ్యాయురాలు వనిత పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ముందస్తు ఉగాది సంబరాలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,( ప్రజా జ్యోతి ),మార్చి 19:** జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం లైఫ్ సైన్స్ విద్యార్థులు ముందస్తుగా ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ వంటకాల పరివార్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీటీ బీసీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రకరకాల తెలంగాణ వంటకాలను, వీటిలో ఉన్న పోషక విలువలు మరియు మానవ శరీరానికి ఎలా ఉపయోగపడతాయో చార్ట్స్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ గాయత్రీ విద్యానికేతన్ క రెస్పాండెంట్ అల్లంకి రజినీ దేవి మాట్లాడుతూ నేటి యువతరం ఇంటి ఫుడ్ ని మర్చిపోయి జంక్ ఫుడ్ కి అలవాటు పడుతున్నారు. యువతరం తప్పు త్రోవ పట్టకుండా ప్రతి ఒక్కరూ అమ్మ చేతి వంటతో ఆరోగ్యంగా జీవించాలని అదేవిధంగా అది పండించిన రైతులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని, రైతును గౌరవించాలని ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ కళాశాల కరెస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమం ని ఏర్పాటు చేసిన విద్యార్థులకు ఈ ఉగాది సంవత్సరం ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఉన్నత శిఖరాలని అధిరోహించాలని విన్నపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే. రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి వెంటనే సాగునీరు అందించాలి

- సాగునీరు అందక ఎండిపోయిన వరి,మొక్కజొన్న పంటలను పరిశీలించిన సిపిఐ బృందం
- ఎండిపోయిన పంటలను అధికారులచె సర్వే చేయించి ఆదుకోవాలని డిమాండ్
- 10ఏండ్లు అధికారంలో ఉండి రైతులకు అన్యాయం చేసిన బిఆర్ఎస్
- రైతు బాలయ్యకు 5వేల చెక్కును అందజేసిన సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి



**చిగురుమామిడి మార్చి 19(ప్రజా జ్యోతి):** అడుగంటిన భూగర్భ జలా లతో సాగునీరు అందక వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతుండడంతో రైతులు విలవిలలాడుతున్నారని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు,మాజీ జెడ్పిటిసి అందే స్వామిలుమండిపడ్డారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లె,గాగిరెడ్డిపల్లే తదితర గ్రామాల్లో సాగునీరు అందక ఎండిన వరి,మొక్కజొన్నపంటలను బాధిత రైతులతో కలిసి సిపిఐ పార్టీ,రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు.వారు మాట్లాడుతూ అడుగంటిన భూగర్భ జలాలతో చేతికి వచ్చే సమయంలో పంటలు ఎండిపోతున్నాయని గౌరవెల్లి నీటితో భూములు తడిసేది ఎప్పుడు అంటూ వారు ప్రశ్నించారు.ఎన్నో అప్పు లు చేసి పంటలు వేసిన రైతన్నల కు చివరి దశలో పంటలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేసిన ఫలితం లేదని మండిపడ్డారు.కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రగ్ధబాలు పలికిన కేసీ ఆర్,బిఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్స రాలు అధికారంలో ఉండి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోయిందని ధ్వజమేత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినప్పటికీ గౌరవెల్లి ప్రాజెక్టు పనులు ముందుకు సాగకపోవడం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం సాగునీరు అందక పంట లు చివరి దశలో ఎండుతుండడంతో రైతులు అప్పుల పాలై తీవ్ర మనోవేదన గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ ఉద్యమాల పోరాటాల ద్వారానే మంజూరైన గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు దశాబ్దాలు గడిచినా పూర్తి కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతు భరోసా రాక,రైతులకు రుణమాఫీ కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర రవా ణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి చిగురుమామిడి మండలంలో ఎండిపోయిన వరి,మొక్కజొన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులచే సర్వే చేసి వరి పంటకు 40వేలు,మొక్కజొన్న పంటకు 30వేల నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని వారు కోరారు.లంబాడిపల్లె గ్రామంలో చేతికొచ్చిన వరి పంట ఎండిపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన రైతు చందబోయిన బాలయ్యకు 5వేల రూపాయల చెక్కును సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి అందజేశారు.రైతులు అధైర్యపడొద్దని సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఎనగందుల రాజయ్య,గోలి బాపురెడ్డి, అందే చిన్నస్వామి,విలాసాగరం అంజయ్య,మంద ఎల్లయ్య, కయ్యం తిరుపతి,కయ్యం వీరన్న, బింగి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం..

- సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



**చిగురుమామిడి మార్చి 19(ప్రజా జ్యోతి):** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జి ల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని 8వ వార్డులో బుధవారం దాదాపు 5లక్షల రూపాయల విలువచేసే సిసి రోడ్డు పనులను చైర్మన్ కంది తిరుపతిరెడ్డి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే బొమ్మనపల్లి గ్రామానికి దాదాపు 50లక్షలకు పైగా సిసి రోడ్లకు నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు గానీ, కాంగ్రెస్ నాయకులకు గాని తెలియజేయాలన్నారు.అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని,సీఎం రిలీఫ్ ఫండ్ ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. బొమ్మనపల్లి గ్రామంలో ఎక్కడ సిసి రోడ్లు నిర్మాణం జరగాలో, గ్రామంలో ఉన్న సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు.గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య మాట్లాడుతూ తమ గ్రామానికి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తు,అండగా నిలుస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ నిరంజన్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి వేముల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య,మాజీఉపసర్పంచ్ మామిడి కోమల చంద్రమౌళి, పొదుపు సంఘం అధ్యక్షుడు మడమడకల రాజీరెడ్డి,సుందరగిరి మాజీసర్పంచ్ రమేష్,మామిడి సంపత్,గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల దయతో గెలిచా.. కరీంనగర్ కు రుణపడి ఉంటా

- పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి
- నా విజయం కోసం కృషిచేసిన బిజెపి శ్రేణులు అందరికీ, వివిధ క్షేత్రాల బాధ్యులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు
- బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 19, (ప్రజాజ్యోతి ):** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు కొలువైన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి అమ్మవార్ల దయ, దీవెనలతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించానని, కరీంనగర్ కు రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ క్షేత్రాల బాధ్యులు , పట్టభద్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీగా తన బాధ్యతను నెరవేర్చడానికి తగిన కార్యాచరణ తో ముందు కొనసాగుతానని తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో గళం విప్పుతానని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాజమాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- "యువజనోత్సవం" లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






**కరీంనగర్ బ్యూరో, మార్చి 19, (ప్రజాజ్యోతి):** విద్యార్థి దశలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని పలు రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవం కార్యక్రమం తిమ్మాపూర్ లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్యార్థి దశలో స్వేచ్ఛ, అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ దశలోనే చదువుతోపాటు సమాజ సేవను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు వాలంటీర్లుగా, లీడర్లుగా సేవలు అందించడం కూడా ముఖ్యమేనని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ వెంకట రాంబాబు మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవంలో భాగంగా 350 మంది విద్యార్థులకు వివిధ రకాల నైపుణ్యాల్లో పోటీ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా స్థాయి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని అన్నారు.అనంతరం చిత్రలేఖనం, కవిత్వం వంటి వివిధ రంగాల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. అంతకు ముందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలుచట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యా సంస్థల జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ సిహెచ్. శ్రీనివాస్, ప్రకాశ్ రెడ్డి, సాయినాథ్ పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్ర బడ్జెట్

- ఈ బడ్జెట్ ను చూసి ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్ అవుతోంది
- ఓర్వలేకే ప్రతిపక్షాల ఆరోపణలు
- సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 19, (ప్రజాజ్యోతి):** ఓవైపు సంక్షేమం,మరో వైపు అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాలకు బడ్జెట్లో పెద్దపీట వేశామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమానికి గతంలో ఎప్పుడూ లేనివిధంగా 70 వేల కోట్లను కేటాయించామని ఆయన అన్నారు. వి ద్య, వైద్య శాఖకు కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని, రైతాంగానికి సముచిత స్థానం కల్పించామని తెలిపారు. ప్రతిపక్షాలకు విమర్శించడానికి అవకాశం లేకుండా బడ్జెట్ లో కేటాయింపులు ఉన్నాయని, వివిధ శాఖలకు కేటాయింపులను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ కేటాయింపులకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా పాలనలో కేటాయింపులకు సంక్షేమానికి చాలా వ్యత్యాసం ఉందని తెలిపారు.

# పెండింగ్ బిల్లుల కోసం ఎంతకైనా తెగిస్తాం

- అవసరమైతే మావోలుగా మారుతాం .. మాజీ సర్పంచుల హెచ్చరిక
- బిల్లులు అడిగితే అరెస్టులు, నిర్బంధం
- నిధుల విడుదల లేకుంటే అధికార పార్టీ నేతలను గ్రామాల్లోకి అనుమతించం

**కరీంనగర్ బ్యూరో, మార్చి 19, (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉండటాన్ని తీవ్రంగా ఖండిస్తూ, తమ న్యాయమైన హక్కుల కోసం ఎంతకైనా తెగిస్తామని, అవసరమైతే మావోయిస్టుల్లా మారడానికి కూడా వెనుకాడబోమని మాజీ సర్పంచులు హెచ్చరించారు. బిల్లుల విడుదల కోసం శాంతియుతంగా నిరసన తెలపాలనుకుంటే, అర్ధరాత్రి ఇళ్లలో నుంచి పోలీస్ స్టేషన్లకు తరలించటం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.ఈ మేరకు బుధవారం నగరంలోని ఫిలిం భవన్లో మాజీ సర్పంచుల ఐక్యవేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం మాట్లాడుతూ, ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, మా సమస్యలను గాలికొదిలేసింది. గతంలో ఇందిరా పార్కు వద్ద మా పోరాటానికి అప్పటి ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి మద్దతు ప్రకటించి, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిల్లులన్నీ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,సీతక్క ఇచ్చిన హామీలు అమలు కాకుండా బుట్టదాఖలు అయ్యాయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని తీవ్రంగా తప్పుబట్టిన మాజీ సర్పంచులు, గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం రాత్రింబవళ్లు శ్రమించాం. ఇప్పుడు వాటి బిల్లుల కోసం అర్ధరాత్రి ఇంట్లోంచి లాగి అరెస్టులు చేయటం ప్రజాస్వామ్యంలో ఏమిటి అంటూ ప్రశ్నించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపడితే, తమ సమస్యల్ని చెప్పుకోవడానికి ప్రయత్నించినా, పోలీసులు అడ్డుకోవటం తీవ్రమైన దమనకాండ అని పేర్కొన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేలోగా పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోతే, గ్రామాల్లో అధికార పార్టీ నేతల ప్రవేశాన్ని అడ్డుకుంటామని, అవసరమైతే ఆత్మహత్యలకు కూడా వెనుకాడబోమని మాజీ సర్పంచులు స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం అన్ని పార్టీలు, ఎమ్మెల్యేల సహకారంతో పనిచేశాం. కానీ ఇప్పుడు ప్రభుత్వ వైఖరి అమానుషం. పోలీసులే అస్థిరత సృష్టిస్తూ, మాజీ సర్పంచులపై అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తుండటం శోచనీయమని నేతలు మండిపడ్డారు.ఈ సమావేశంలో పంజాల జగన్ మోహన్ గౌడ్, మేడి అంజయ్య, మేదినేని నవీన్ రావు, కంకణాల విజేందర్ రెడ్డి, సిరిమల్ల మేఘరాజు, సురేందర్, గంగాధర్, ఆదిముల్లు, రామకృష్ణ, సమ్మయ్య, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ కు విశేష స్పందన

- ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా



**గోదావరిఖని , మార్చి 19 (ప్రజా జ్యోతి ):** వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ – 2025 కు విశేష స్పందన లభించిందని వికసిత్ భారత్ యూత్ పార్లమెంటు కార్యక్రమం కోసం నియమించిన పెద్దపల్లి జిల్లా నోడల్ కాలేజీ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా తెలిపారు. బుధవారం గోదావరిఖని ప్రభుత్వం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు.తాము చేపట్టినప్రచారం,అవగాహన కార్యక్రమాలకు వివిధ ప్రాంతాల నుండి అనేకమంది స్పందించి పేర్లు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు.యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల నుంచి 173 మంది యువత ఒక నిముషం నిడివి కలిగిన వీడియో అప్లోడ్ చేసి పేరు నమోదు చేసుకున్నారని, స్క్రుటినీ కమిటీ సభ్యులు పరిశీలించి వడపోసి ఉత్తమ వీడియోలను అప్లోడ్ చేసిన 150 మందిని జిల్లా స్థాయి పోటీలో పాల్గొనడానికి ఎన్నిక చేసినట్లు పేర్కొన్నారు. ఇద్దరు ఇరవై అయిదు సంవ్సరాలు పై బడిన వారు,ముగ్గురు అసంబద్ధ విషయం పై మాట్లాడారని,6గురు పెద్దపల్లి నోడల్ జిల్లా పరిధిలో లేనివారని,4గురు ఎర్రర్ వీడియో అప్లోడ్ చేశారని,ఒక్కరు వీడియో అన్ అవైలబుల్,ఒకరు తప్పుడు అసంబద్ధ వీడియోను అప్లోడ్ చేశారని,ఇద్దరు ఇతర ప్రాంతాల నుండి వీడియో అప్లోడ్ చేశారని,23 మందిని తిరస్కరించినట్లు చెప్పారు.పెద్దపల్లినోడల్ జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 21న 75 మందికి,22న 75 మందికి వన్ నేషన్,వన్ ఎలక్షన్ పేవింగ్ థి వే ఫర్ వికసిత్ భారత్ అనే అంశం పై ప్రతి విద్యార్థి మాట్లాడతారని తెలిపారు.ఈ పోటీలలో పాల్గొనే వారికి రెండు రోజులపాటు భోజన వసతి కల్పిస్తామని,పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు కూడా ఇస్తున్నట్లు నోడల్ ఆఫీసర్ ఏ సాంబ శివ రావు తెలిపారు.పోటీలో ఉన్నవారందరిని వివిధ అంశాలను పరిశీలించి ఐదు గురు న్యాయ నిర్ణేతలు మొత్తం 100 మార్కులకు పాయింట్స్ ఇస్తారని,150 మంది లో నుండి 10 మందిని రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తారని వెల్లడించారు.

# తై బజార్ వేలం ద్వారా 16.40 లక్షలు



**హుజురాబాద్ రూరల్, మార్చి 19 (ప్రజా జ్యోతి :** హుజురాబాద్ మున్సిపల్ లో తై బజార్ బహిరంగ వేలం ద్వారా 16.40 లక్షల రూపాయలు వేలం పాట ద్వారా నిధులు వచ్చినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య తెలిపారు. బహిరంగ వేలంలో 5గురు వ్యక్తులు పాల్గొనగా రామకృష్ణ అనే అతనికి వేలం ద్వారా పాట లో తైబజార్ ను చేజిక్కించుకున్నారని అన్నారు. గత సంవత్సరం రూ. 15 లక్షల 55 వేలు రాగా ఈ సంవత్సరము రూ. 16 లక్షల 40 వేలు వచ్చాయని తెలిపారు.

# ఎస్.ఎస్.సి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ

- నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు కోసం నా వంతు కృషి చేస్తా..
- కాంగ్రెస్ పార్టీ నాయకులు వసీమ్ అక్రమ్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), మార్చి 19:** రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ లోని 1వ డివిజన్ పరిధిలో గల విలేజ్ రామగుండంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు సమీపించడంతో కాంగ్రెస్ నాయకులు వసీమ్ అక్రమ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు అందజేసిన వసీం అక్రమ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించాడు. అదేవిధంగా ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వసీం అక్రమ్ మాట్లాడుతూ విలేజి రామగుండంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు పూర్తి అయిన తర్వాత వేసవి సెలవుల్లో ఖాళీగా ఉండకుండా విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందజేయడంతో పాటు పదవ తరగతి పరీక్షల్లో మొదటి 5 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ వరకు వారి పై చదువుల కోసం తాను ప్రోత్సహిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పాఠశాలలో ఫేర్వెల్ డే సందర్భంగా ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ఎం.ఈ.ఓ జి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ మాజీ కార్పొరేటర్ బొమ్మక రాజేష్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, శ్రీనివాస్, తులసి, ఉమారాణి, లక్ష్మణ్,వాజిదా,స్వరూప్ చందు,అనిత,కవిత,సోపున్నీసతో పాటు కాంగ్రెస్ నాయకులు కే.ప్రేమ్, ఏ.సదానందం, ఎస్.సతీష్, బి.ప్రణయ్, సజ్జు, రవి, మున్న, సాయి, శ్రీకాంత్, సల్మాన్, సోను, ఉబెద్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి రెయిలింగ్ ధ్వంసం



**కరీంనగర్ బ్యూరో, మార్చి 19, (ప్రజాజ్యోతి):** నగరంలో భూకబ్జాదారుల ఆగడాలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఖాళీ స్థలం -కనిపిస్తే చాలు పాగా వేస్తున్నారు. ప్రభుత్వ ఆస్థులు ద్వంసం చేస్తూ, వాటికి దర్జాగా దారులు ఏర్పాటు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆక్రమణలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టింపులేనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని పట్టేదారులు మండిపడుతున్నారు. నగర శివారులోని ఆటోనగర్ ప్రాంతంలో బైపాస్ రోడ్డును ఆనుకుని ఉన్న సర్వేనెం.122లో కొంత భూమిని కబ్జా పెట్టిన ఓ వ్యక్తి, రాష్ట్ర రహదారికి రక్షణగా ఉన్న ఐరన్ రెయిలింగ్ ద్వంసం చేసి, కబ్జా స్థలానికి దారి ఏర్పాటు చేసుకున్నాడు. ఇదేంటని ప్రశ్నిస్తే తమపైనే భౌతిక దాడులకు పాల్పడుతున్నట్లు పట్టేదారు తీపిరెడ్డి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి రెయిలింగ్ ద్వంసంపై ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రభుత్వ ఆస్థి ద్వంసం చేసిన సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఎస్.ఎస్.సి విద్యార్థులకు 1.70 లక్షల సాయం




**హుజురాబాద్ రూరల్ , మార్చి 19 ( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ మండలం లోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే 244 మంది నిరుపేద బాల, బాలికలకు ఉచితంగా పరీక్ష ప్యాడులు, పెన్నులు ఇవ్వడమే కాకుండా పరీక్షలు రాసే ఏడు రోజులకు గాను రోజుకు ఒకంటికి 100 రూపాయల చొప్పున 700 రూపాయల ఆర్థిక సహాయం జయన్న ఫౌండేషన్ అధినేతలు, సింగాపూర్ మాజీ సభ్యులు గుడిపాటి సరిత, జైపాల్ రెడ్డి లు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా బుధవారం హుజురాబాద్ పట్టణంలోని బాలికల పాఠశాల లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మాట్లాడుతూ... సమాజంలోని బడుగు, బలహీన వర్గాల పిల్లలైనా నిరుపేద ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల భవిష్యత్తు కోసం జయన్న ఫౌండేషన్ ఆర్థికంగా చేయూతనివ్వడం నిజంగా అభినందనీయమన్నారు. మండలంలోని 244 మంది విద్యార్థులకు గాను 1,70,800 రూపాయలను అందించడం ప్రశంసనీయమని అన్నారు. హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ మాట్లాడు తూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాల, బాలికలకు పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రానికి వెళ్ల డానికి రోజు వారి ఖర్చు కోసం రోజుకు వంద రూపా యల చొప్పున ప్రతి ఒక్కరికి 700 రూపాయలు అందించడం నిజంగా గొప్ప విషయమని అన్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ... పేదలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి ముందు కు వచ్చిన జయన్న ఫౌండేషన్ అధినేతలు గుడిపాటి సరిత, జైపాల్ రెడ్డిలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. ప్రదీప్ కుమార్, హెచ్ఎం బొరగాల తిరుమల, రామస్వామి, వేల్పుల రత్నం, స్వామి రావు, ఈశ్వర్ రెడ్డి, ఆసియా, కైరునిసా, దండ రాజిరెడ్డి, సంజీవయ్య, మారుతి ప్రసాద్, రోజా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపాలిటిలో 100 శాతం పన్ను వసూలు

**హుజురాబాద్ రూరల్, మార్చి 19 ( ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలోని 143 మున్సిపాలిటిలలో 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి హుజురాబాద్ మున్సిపాలిటి స్థానం పొందిందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య తెలిపారు. బుధవారం ఆయన హుజురాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం హుజురాబాద్ మున్సిపాలిటి పన్ను వసూలులో 25వ స్థానంలో ఉండేదని అన్నారు. ఎలాగైనా హుజురాబాద్ మున్సిపాలిటిలో 100 శాతం పన్ను వసూలు చేసి రాష్ట్రంలో రికార్డు సాధించాలనే ఉద్దేశంతో మున్సిపాలిటిలోని ఉద్యోగులు, వార్డ్ ఆఫీసర్లు అందరూ కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం ద్వారా గత 15 రోజుల క్రితం రాష్ట్రంలో రెండో స్థానం తిరిగి అదే ఉత్సాహంతో ఉద్యోగులంతా కలిసి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేశామని అన్నారు. మున్సిపాలిటీ లోని 30 వార్డుల్లో 8917 నివాసాల కు గాను రూ. 2 కోట్ల 64 లక్షలు వసూళ్ళు అయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాల ద్వారా, పోలీస్ శాఖ నుండి రూ. 5 లక్షల 41 వేలు, కోర్టు బిల్డింగ్ ల ద్వారా రూ. 3 లక్షల 80 వేలు, ఎంపిడివో కార్యాలయం ద్వారా రూ. 1 లక్ష 18 వేలు, వ్యవసాయ మార్కెట్ కమిటి ద్వారా రూ. 1 లక్ష 18 వేల చెల్లింపులు జరిగాయి. వంద శాతం పన్నులు వసూళ్ళు జరిగిందున 15 వ ఆర్థిక సంఘం నుండి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు సత్వరమే వచ్చే అవకాశం ఉందని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటికి రాష్ట్రంలో ప్రత్యేక స్థానం తీసుకుని వచ్చిన సిబ్బందిని ఘనంగా సన్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఏఈ సాంబరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, వార్డు ఆఫీసర్లు, సానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రుల చిత్ర పటాలకు క్షీరాభిషేకం



**జమ్మికుంట, మార్చి19( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో మండల, పట్టణ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బలహిన వర్గాలకు 42% రిజర్వేషన్ పెంపు బిల్లు, ఎస్సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. అసెంబ్లీలో బిల్లు పాసైన సందర్భంగా గాంధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రి వర్గానికి, కాంగ్రెస్ ప్రభుత్యానికి పాలాభిషేకం చేసి యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన ధన్యవాదాలు తెలిపారు..ఈ సందర్భంగా జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ కులగణన చరిత్రలో ఒక మైలు రాయిగా నిలుస్తుందన్నారు..ఈ కార్యక్రమంలో; జమ్మికుంట పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించాలి



**చొప్పదండి, మార్చి 19 (ప్రజా జ్యోతి):** వీధి బాలలను, బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని మండల బాలల పరిరక్షణ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఇప్పటికీ బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటిని అడ్డుకోవాలని అన్నారు. బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన కఠినచర్యలు ఉంటాయని, బాల కార్మికులను నియమించుకుంటే కఠినమైన చట్టాలున్నాయని అవగాహన కల్పించాలని సూచించారు. బాల బాలికల సంక్షేమ చట్టాల పై అవగాహన కల్పించాలని అన్నారు. సమావేశంలో తాహసిల్దార్ నవీన్ కుమార్, మండల అభివృద్ధికి అధికారి వేణుగోపాలరావు, మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, సిడిపిఓ నర్సింగరాణి, పంచాయతీ అధికారి రాజగోపాల్, వైద్యాధికారి శిరీష, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుధాకర్, సహాయ సంక్షేమ అధికారి జగన్నాథం, డిసిపిఓ పర్వీన్, మండల సమాఖ్య బాధ్యురాలు సౌమ్య, ఏపీఎం నర్మద, మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పవన్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శశి కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం పట్ల కాంగ్రెస్ నేతల హర్షం



**హుజురాబాద్ రూరల్ మార్చి 19 (ప్రజాజ్యోతి):** బిసి, ఎస్సీ రిజర్వేష న్ల బిల్లులు అసెంబ్లీ లో ఆమోదం చెందడం పట్ల బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి రిజర్వేషన్ కేటాయించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత బీసీ రిజర్వేషన్ కు తీర్మానం చేయడం పట్ల హర్షం

- **మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 19:** రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్రత 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు సభ ఏకగ్రీవతీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి బుధవారం రోజున పూలమాలలు వేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గావజన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు మాజీ ఎంపీటీసీలు పోచల సదానందం గౌడ్ మొగిలి సదానందం మాజీ సర్పంచులు ఓరుగంటి కొమురయ్య మాదాసి సతీష్ యూత్ మండల అధ్యక్షుడు శివరామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్



**మెట్ పల్లి ప్రతినిధి, మార్చ్ 19, ప్రజా జ్యోతి :** డివిజన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఇబ్రహీం పట్నం ఎస్సై అనిల్ తన సిబ్బంది చైతన్య,అనిల్,సాదు నాయక్ లతో పాటు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో చెరువు కట్ట సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు మరియు ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు మొత్తంగా ఏడుగురు వ్యక్తుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది పేకాట ఆడిన వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, 2 సెట్ల ప్లేయింగ్ కార్డ్స్, 12,500/- నగదు సీజ్ చేయనైనది ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపినారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రులకు పాలాభిషేకం





**జమ్మికుంట, మార్చి19 ( ప్రజాజ్యోతి ):** బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ  నాయకులు ఆద్వర్యంలో మోత్కులగూడెం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గాంధీ చౌరస్తాలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ నియామకాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర వేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల పెంపుకు కృషి చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచుతామని రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారని, బాధ్యతలు చేపట్టగానే 4ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామన్నారు. బీసీ రిజర్వేషన్లు 37శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహరించుకుని 42శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన చేశారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ లను,సిబ్బందిని అభినందించిన ప్రణవ్





- ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రంలోనే రికార్డు.
- జమ్మికుంటకు మొదటి స్థానం,హుజురాబాద్ కు రెండవ స్థానం.
- కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మరో రికార్డు.
- ఇదే పంథాను పథకాల అమలు,సంక్షేమ పథకాల్లో కొనసాగించాలని కోరిన ప్రణవ్.

**జమ్మికుంట, మార్చి19( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జమ్మికుంట,హుజురాబాద్ మున్సిపాలిటీలు మరో రికార్డును సొంతం చేసుకున్నాయి.ఆస్తి పన్ను వసూలు విషయంలో జమ్మికుంటకు మొదటి స్థానం రాగా,హుజురాబాద్ కు రెండవ స్థానం వచ్చింది,దీనిపట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జమ్మికుంట,హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లను అదేవిధంగా మున్సిపల్ సిబ్బం దిని ప్రత్యేకంగా అభినందించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల విషయంలో ఇదే పంథాను కొనసాగిస్తూ సంక్షేమం విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా చూడాలని కోరారు.ప్రజలకు,ప్రభుత్వానికి జవాబుదారీతనంగా ఉంటూ మరింత భాద్యతగా ఉండాలని కోరారు.రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని దానికోసం ఇప్పటినుండే ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కోరారు.



# బాలుడు రంజిత్ కుమార్ ని వారి తల్లిదండ్రులకు అప్పచెప్పిన పోలీసులు



**ధర్మపురి (మార్చి 19)ప్రజా జ్యోతి :** ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండలం నందగిరి గ్రామానికి చెందిన ఐలవేణి రంజిత్ కుమార్ వయసు 16 సంవత్సరాలు ప్రస్తుతం పెగడపల్లి మోడల్ స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్నాడు ఈ క్రమంలోనే బుధవారం రోజు ఉదయం స్కూల్ కి వెళ్లి మధ్యాహ్నం 13.30 గంటల సమయంలో స్కూల్ సమయం ముగించుకొని రంజిత్ తన స్నేహితుడైన శివరాత్రి శివ యొక్క హోండా షైన్ బైక్ పై ఇద్దరు పెగడపల్లి వస్తుండగా మార్గమధ్యంలో సబ్ స్టేషన్ వద్ద ఉన్నటువంటి బ్రిడ్జి దగ్గరికి చేరుకునే సమయానికి కరీంనగర్ తీగల గుట్టపల్లికి చెందినటువంటి నవీన్ కుమార్,ఆరేపల్లి అనిల్,గసిగంటి వర్ధన్, మైస అజయ్ అను నలుగురు వ్యక్తులు తెలుపు రంగు టియస్ 09 ఈపి 4569కారులో వచ్చి ఐలవేణి రంజిత్ కుమార్ నవీన్ కుమార్ కి చెందినటువంటి పెంపుడు కుక్కని దొంగిలించాడనే అనుమానంతో ఐలవేణి రంజిత్ కుమార్ ని బలవంతంగా వారి యొక్క కారులో ఎక్కించుకొని కరీంనగర్ వైపు వెళుతుండగా తన స్నేహితులైన శివరాత్రి శివ అట్టి సమాచారాన్ని స్కూలు యాజమాన్యానికి, రంజిత్ కుమార్ బంధువులకు తెలియజేయగా రంజిత్ కుమార్ తండ్రి అయిన ఐలవేణి కోటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గంటల వ్యవధిలోని ఎస్సై సిహెచ్ రవికిరణ్, వారి సిబ్బంది అయినటువంటి కానిస్టేబుల్ వెంకటరెడ్డి రవీందర్, శ్రీనివాసులు వెళ్లి ఆ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కారు ను సీజ్ చేసినట్లు, బాలుడు రంజిత్ కుమార్ ని వారి తల్లిదండ్రులకు అప్పచెప్పినట్లు పత్రిక ప్రకటనలో తెలిపినారు.

# బీసీల రిజర్వేషన్ ఆమోదం చారిత్రాత్మకం



**ఇల్లందకుంట, మార్చి19,ప్రజా జ్యోతి :** ఇల్లందకుంట మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సి వర్గీకరణకు తెలంగాణ ప్రభుత్వం ఆమో దం తెలిపిన సంద ర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపు తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ది శివ మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్, చేవెళ్ల డిక్లరేషన్ లను ప్రకటించి ఇప్పుడు ఆమోదం తెలిపిందని అన్నారు.. తెలంగాణలో అమలు చేసిన బీసీ రిజర్వేషన్లు బిల్లులను కేంద్రంలో అధికారం లో ఉన్న బీ జే పీ ప్రభుత్వం చిత్త శుద్ధితో ఈ బిల్లులను ఆమోదించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది శివ కుమార్,ఉపాధ్యక్షులు గైకోటి రాజు, తోడేటి మధు, కార్యదర్శి గుండారపు సాయి, యువ నాయకులు, కారింగుల రాజేందర్, జిల్లెల సందీప్, దంసాని రమేష్, మారపెల్లి రమేష్, భోగం పృధ్వి రాజు, చాతల హరీష్, రాజేందర్, రావుల వెంకటేష్,అక్కినపెల్లి వెంకటేష్, రామంచ రామ్ చరణ్, సీనియర్ నాయకులు బుర్ర రమేష్, ఆరె రమేష్ రెడ్డి, ధంసాని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న టీపీసీసీ డెలిగేట్



**మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 19, ప్రజా జ్యోతి :** మండలం లోని జగ్గసాగర్ గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్ర స్వామి వారి సప్తమ వార్షికోత్సవం లో పాల్గొని స్వామి వారిని దర్శిచుకున్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ వారితో పాటు ఏఎంసీ  డైరెక్టర్ మనల లింగారెడ్డి, పిడుగు రాజేందర్ రెడ్డి, వెంకట గిరి, బైండ్ల శ్రీకాంత్, మొగిలి రాజేందర్  గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మాతృశ్రీ పాఠశాలలో రెడ్ కలర్ డే సెలబ్రేషన్స్



**మెట్ పల్లి ప్రతినిధి,మార్చి 19, ప్రజా జ్యోతి :** పట్టణంలోని మాతృశ్రీ హైస్కూల్లో బుధవారం రెడ్ కలర్ డే సెలబ్రేషన్ జరుపుకున్నట్లు కరస్పాండెంట్ ఇందూరి రాజకుమార్ తెలిపినారు, ఇలాంటి మంచి మంచి ఆక్టివిటీస్ తో పిల్లల యొక్క మేధాసంపత్తి మెరుగుపడుతుందని అన్నారు. ప్రిన్సిపల్ రమాదేవి ఉపాధ్యాయ బృందం, పిల్లలు అందరూ కలిసి ఈ రెడ్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు నర్సరీ నుంచి 9వ తరగతి వరకు రెడ్ కలర్ డ్రెస్ లో వచ్చి పాఠశాలకు ఆకర్షణీయంగా నిలిచినారు. రెడ్ కలర్ డే యొక్క ప్రాము ఖ్యతను ఉపాధ్యాయులు వివిధ రకాల జవాబుల్ని వివరించారు, రెడ్ కలర్ ఫ్రూట్స్ అయినా క్యారెట్ బీట్రూట్, కరబూజ, రెడ్ చిల్లి రెడ్ ఉల్లిపాయలు, ఆపిల్, దానిమ్మ లాంటి వివిధ రకాల రెడ్ కలర్ కి సంబంధించిన వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఉపాధ్యాయ బృందానికి పిల్లలకి తల్లిదండ్రులకు కరస్పాం డెంట్ ఇందూరి రాజ్ కుమార్ ధన్యవాదాలు తెలిపినారు.